# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.17.12.2025.**

**ప్రకాశం బ్యారేజ్ వద్ద హెల్మెట్లు వాడకం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగం ఐ.పి.ఎస్.గారు**

ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, విజయవాడ పరిధిలో ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ ధారణ యొక్క ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపిఎస్ గారి ఆలోచనల మేరకు, ట్రాఫిక్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీమతి షేక్ షరీన్ బేగం, ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో నగరంలో వివిధ ప్రదేశాలలో విస్తృత స్థాయిలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

**ఈ కార్యక్రమం విజయవాడ నగరంలోని ముఖ్య ప్రదేశాలు**

బి.ఆర్.టి.ఎస్ ఫుడ్ జంక్షన్, బెంజ్ సర్కిల్, రామవరపాడు రింగ్, పీసీఆర్ సెంటర్, ప్రకాశం బ్యారేజ్, అంబేద్కర్ స్టాచ్యూ సెంటర్, దాబాకోలు, మహానాడు జంక్షన్, రమేష్ హాస్పిటల్, ఇబ్రహీంపట్నం, చిట్టినగర్ మొదలైన కీలక కూడళ్లలో

KBN కాలేజ్, KVSR ఫార్మసీ కాలేజ్, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లయోలా కాలేజ్, నలందా పీజీ కాలేజ్, SRR & CVR గవర్నమెంట్ కాలేజ్, ప్రభాస్ కాలేజ్, ఎస్ఆర్కే కాలేజ్, సిద్ధార్థ కాలేజ్, నలందా కాలేజ్ తదితర కాలేజీలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో హెల్మెట్ ప్రాముఖ్యతను చాటిచెప్పే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ వాహనదారులకు, ప్రజలకు హెల్మెట్ అవశ్యకతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం గారు మాట్లాడుతూ...... ఈ ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ లో 200 సిబ్బందితో హెల్మెట్లు వాడకం పై అవగాహన కల్పించడం జరుగుతుంది. మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనం నడిపేటప్పుడు మనకోసం మన కుటుంబం ఒకటి ఉందని బాధ్యతగా వ్యవహరించాలి,

ఆక్సిడెంట్ జరిగితే హెల్మెట్ వాడకం వలన తల భాగం సురక్షిత గా ఉంటుంది, హెల్మెట్ పెట్టుకోనీ వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు చేశారు.

ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా సమన్వయకర్త డా. కొల్లేటి రమేష్ గారికి, అలాగే కార్యక్రమంలో భాగస్వామ్యమైన సంబంధిత కాలేజీ యాజమాన్యాలకు ట్రాఫిక్ పోలీసుల తరఫున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.

* * *